క్లుప్తంగా

ప్రచార పర్వానికి సిద్ధం

- నేడు చారుపల్లిలో ఎమ్మెల్యే దుద్దుకుంట ప్రచారం ప్రారంభం



నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం నుంచి ప్రచార కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు చారుపల్లి నుంచి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నాయి.

జగన్‌ను రెండోసారి సీఎం చేయడమే లక్ష్యంగా..

సంక్షేమసారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగించనున్నారు. టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేస్తున్న నవరత్న పథకాలను వివరిస్తూ ముందుకు సాగనున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

సీఎంను కలిసిన ఇస్మాయిల్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్‌ఎండీ ఇస్మాయిల్

కదిరి అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కదిరి మంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని మెజారిటీతో గెలిపించుకుని రావాలని సీఎం చెప్పినట్లు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు పేర్కొన్నారు.

శాంతమ్మకు ఘన స్వాగతం

బత్తలపల్లి: వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మకు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. మంగళవారం ఆమె హిందూపురం నుంచి ముదిగుబ్బకు వెళ్తున్న విషయం తెలుసుకున్న నాయకులు స్థానిక కూడలి వద్ద పూలబొకేలు, శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఆమె నాయకులు కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నగదు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: పట్టణంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న ధన్వంతరీ వైద్య నారాయణ స్వామి ఆలయానికి రూ.50వే లను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి విరాళంగా అందజేశారు. మంగళవారం ఈ మొత్తాన్ని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులకు ఎమ్మెల్యే ఆయన నివాసంలో అందజేశారు. నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి

పుట్టపర్తి టౌన్: విధులు సక్రమంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. అనంతపురం జిల్లా సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసులు బదిలీపై సత్యసాయి జిల్లాకు వాచ్చరు. తిరుపతి జిల్లా నుంచి ఎస్‌ఐ లక్ష్మీదేవమ్మ మంగళవారం డీసీఆర్‌బీ ఎస్‌ఐగా బాధ్యతలు తీసుకున్నారు. వీరిద్దరూ ఎస్పీ మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నిబంధనలకు తిలోదకాలు



ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

కదిరి అర్బన్: ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం టీడీపీ నాయకులు నారా భువనేశ్వరి కదిరి పర్యటనకు సంబంధించిన ఫ్లెక్సీని నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేశారు. ఆర్టీసీ ఆవరణంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలంటే సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలి. ఎలాంటి అనుమతి లేకుండా ఇలా బరితెగించి ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడమేంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీకి అనుమతి తీసుకున్నారా అని జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్‌ను ఫోన్‌లో ఫ్లెక్సీ విషయం తెలియజేయగా వెంటనే ఫ్లెక్సీని అక్కడినుంచి తొలగించాలని తమ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

అక్కచెల్లెమ్మలకు ఆర్థిక ఆసరా

- నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా సొమ్ము విడుదల
- నియోజకవర్గవ్యాప్తంగా రూ.140 కోట్ల జమ
- నేడు పొదుపు సంఘాల మహిళలతో ఎమ్మెల్యే సమావేశం

బత్తలపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మహిళల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేశారు. ఇందులో భాగంగా అక్కచెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని చంద్రబాబు ప్రకటించి తీరని మోసం చేశారు. డ్వాక్రా సంఘాల గురించి కనీసం పట్టించుకోలేదు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని సంఘాలు రుణాలు చెల్లించలేక డీఫాల్టర్‌గా మిగిలిపోయాయి. ఈ పరిస్థితులను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ఏటా వైఎస్సార్ ఆసరా కింద మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నారు.

వైఎస్సార్ ఆసరా వివరాలు ఇలా...

మండలం	సంఘాలు	సభ్యులు	విడుదలైన మొత్తం (రూ.కోట్లలో)
ధర్మవరం అర్బన్	1153	11,530	35.36
ధర్మవరం రూరల్	794	7,940	25.90
బత్తలపల్లి	870	8,786	22.53
ముదిగుబ్బ	1,045	1,0450	43.16
తాడిమర్రి	379	3,790	12.37



ఆసరా పథకంపై మహిళా సంఘాలతో మాట్లాడుతున్న పీడీ, తదితరులు(ఫైల్)

చెప్పిన విధంగానే...

నియోజకవర్గంలో దాదాపు 4,241 సంఘాలున్నాయి. ఇందులో దాదాపు 42 వేల మందికిపైగా సభ్యులున్నారు. ఎన్నికల హామీ మేరకు సీఎం వైఎస్ జగన్ వైఎస్సార్ ఆసరా కింద ఏటా డ్వాక్రా మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకూ నాలుగు విడతల్లో దాదాపు రూ.140 కోట్లకు పైగా డబ్బు జమ చేశారు. దీంతో పాటు వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ రుణాలు, బ్యాంకు లింకేజీతోపాటు అనేక పథకాలు అమలు చేస్తున్నారు. ఈక్రమంలో అక్కాచెల్లెమ్మలు సొంతంగా వ్యాపారాలు సాగించి, ఆర్థికంగా ఎదుగుతున్నారు. దీంతో అక్కాచెల్లెమ్మలు జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వైఎస్సార్ ఆసారా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసారా మెగా చెక్కు అందించనున్నారు.

రూ.65వేలు లబ్ధి పొందా



నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా పథకం కింద లబ్ధిపొందాను. ఏటా రూ.16 వేల చొప్పున నాలుగేళ్లల్లో సుమారు రూ.65 వేల దాకా నా ఖాతాలో డబ్బు జమైంది. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఏదో విధంగా లబ్ధి చేకూరుతోంది. మహిళల జీవితాల్లో వెలుగులు నింపారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. -బిల్లే యల్లమ్మ, బత్తలపల్లి

ఇలాంటి నాయకుడు రాష్ట్రానికి అవసరం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లాంటి నేత రాష్ట్రానికి ఎంతో అవసరం. ఆయన వచ్చిన తర్వాతే పేదల జీవితాలు బాగుపడ్డాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు. వైఎస్సార్ ఆసారా కింద, రూ.32 వేలు, వైఎస్సార్ చేయూత కింద ఇప్పటి వరకు రూ.56,250 తీసుకొని కిరాణాషాపు నిర్వహిస్తున్నాను. సంఘాల్లో చేరకముందు పరిస్థితి బాగుండేదికాదు. ఇప్పుడు జగనన్న ప్రోత్సాహంతో వ్యాపారం బాగా జరుగుతోంది. సొంత ఇల్లు కట్టుకున్నాం. వచ్చే ఎన్నికల్లో జగనన్నే మా సీఎం. -జి.నాగవేణి, బత్తలపల్లి.

ఆర్థిక ఎదుగుదలకు అవకాశం



మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇదొక మంచి అవకాశం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా, వడ్డీలేని రుణాలు, వైఎస్సార్ చేయూత వంటి పథకాలు మహిళలు అభ్యున్నతికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పవచ్చు. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలి. -సుదర్శన్‌రాజు, వైకేపీ ఏపీఎం, బత్తలపల్లి.

జేఈఈ మెయిన్‌లో సత్తా చాటిన ముజమ్మిల్



గాండ్లపెంట: తాళ్లకాల్వ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు షేక్.కలీముల్లా, నజహత్‌కౌసర్ కుమారుడు షేక్. ముజమ్మిల్ ఈ ఏడాది జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్‌లో సత్తాచాటాడు. సోమవారం విడుదలైన ఫలితాల్లో 300 మార్కులకుగాను 275 మార్కులు సాధించి 99.969 టాపర్‌గా నిలిచాడు. ఇంటర్‌లో సైతం 470 మార్కులకుగాను 467 సాధించాడు. కాగా గతేడాది ఇదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు గంగాధర్‌రెడ్డి కుమారులు శశిధర్‌రెడ్డి, మహిధర్‌రెడ్డి కూడా మంచిర్యాంక్ సాధించి వరంగల్ ఎన్‌ఐటీ, సిల్చార్ ఎన్‌ఐటీలో సీట్లు సాధించారు.

సర్వేయర్ ఆత్మహత్యాయత్నం

తనకల్లు: టీ. సదుం గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న విజిత మంగళవారం విషద్రావకం తాగింది. విజిత ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో విషద్రావకం తాగి అపస్మారకస్థితిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను తనకల్లు ప్రభుత్వాసుపత్రికి అక్కడి నుండి కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆకట్టుకున్న 'భువన విజయం'



కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన భువన విజయ సాహిత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది. శతావధాని బ్రహ్మశ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ నేతృత్వంలో ఆయన బృందం ఈ ప్రదర్శన చేపట్టింది. కార్యక్రమంలో పట్టణ ప్రజలు, కళాకారులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం



డ్వాక్రా మహిళలకు మెగా చెక్కు అందిస్తున్న దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



సభకు హాజరైన జన సమూహంలో ఓ భాగం

ఓడీచెరువు: కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉందామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద మంగళవారం వైఎస్సార్ ఆసార వారోత్సవాలు నిర్వహించారు. ఓడీచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాలకు చెందిన 17,315 మంది లబ్ధిదారులకు రూ.12.56 కోట్ల మెగా చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యానికి, అసత్యానికి, నిజాయితీకి, మోసానికి, మంచికి,చెడుకు జరుగుతున్న ఈ సమరంలో మీరు ఎవరి పక్షాన నిలబడతారని ప్రశ్నించారు. ఇంట్లో ఇల్లాలి చేతికి డబ్బు చేరితే అది సక్రమంగా ఉపయోగపడుతుందని జగనన్న ఆసరా, చేయూత, అమ్మఒడి లాంటి పథకాలన్నీ మహిళ పేరు మీదనే అమలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మాయమాటలు చెప్పే మాయల ఫకీర్లు త్వరలో ఊర్లలోకి వస్తారని, వారి మాయలో పడొద్దన్నారు. బూటకపు హామీలను నమ్మవద్దని చంద్రబాబు మోసానికి బలికావద్దని కోరారు. జగనన్న చెప్పాడంటే చేసి తీరుతాడని, దీనికి నిదర్శనమే ఈ నాల్గవ విడత రుణమాఫీ మొత్తం మహిళల ఖాతాల్లోకి జమ చేయడమేనన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ భాను, కన్వీనర్ రాజు నాయుడు, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, సర్పంచు గోవిందు, అమడగూరు, నల్లమాడ మండలాలకు చెందిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కన్వీనర్లు, మూడు మండలాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గాండ్లపెంట: దశాబ్దాలుగా సరైన రహదారి లేని గ్రామాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ పీవి సిద్దారెడ్డి అన్నారు. జీనులకుంట క్రాస్ రోడ్డు నుంచి పోతవాండ్లపల్లి వరకు రూ.53 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని కేవలం నాలుగున్నరేళ్లలో చేసుకున్నామన్నారు. 104, 108 వాహనాలు కూడా వెళ్లలేని గ్రామాలకు సైతం నేడు మన్నిక కలిగిన రోడ్లను వేసి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించామన్నారు. కదిరి నియోజకవర్గవ్యాప్తంగా 135 గ్రామాలకు వందేళ్ల మన్నిక కలిగిన అప్రోచ్ రోడ్లను వేసుకున్నామన్నారు. ఈసందర్భంగా పోతవాండ్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే గ్రామానికి ఆహ్వానించి పూలమాల వేసి దుశ్శాలువతో సన్మానించారు. సర్పంచ్ రహంతుల్లా, జీనులకుంట సచివాలయ కన్వీనర్ నాగార్జునరెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాయక్, బీసీ కన్వీనర్ నరసింహగౌడ్, మద్దివారిగొంది సర్పంచ్ నాగభూషణరెడ్డి, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీనివాసులునాయక్, స్థానిక నాయకులు రామచంద్రారెడ్డి,కోండారెడ్డి, ఈశ్వరరెడ్డి, గంగిరెడ్డి,హరిప్రసాద్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీకేపీ తండాలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

నల్లమాడ: పెమనకుంటపల్లి తండాలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, ఎంపీడీఓ మహమ్మద్ దౌలా, సర్పంచ్ ఆనంద్‌నాయక్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: బడన్నపల్లిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. స్పెషలిస్టు డాక్టర్లు 396 మందికి వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రత్యేక వైద్య నిపుణులు నివేదిత, వెంకటేశ్వర్లు, డాక్టర్ పుష్పలత, కంటి వైద్య నిపుణులు ఉరుకుందప్ప, సీహెచ్‌ఓ కళావతి, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్‌రెడ్డి, జైతూన్‌బీ ఉన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతివ్వండి



వృద్ధురాలిని పలకరిస్తున్న మక్బూల్‌అహ్మద్



పార్టీలో చేరినవారితో మక్బూల్‌అహ్మద్

ఎన్‌పీకుంట: మంచి చేసిన జగనన్న ప్రభుత్వానికి రాబోవు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గం సమన్వయకర్త బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్ ప్రజలను కోరారు. మంగళవారం గొకనపల్లి, టీ.ఎస్.పల్లి, మరికొమ్మదిన్నె పంచాయతీల్లో పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సీనియర్ నాయకులు బాలకృష్ణనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సీఈసీ సభ్యులు పూలశ్రీనివాసులురెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్‌షాకీర్ లతో కలిసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా గొకనపల్లి పంచాయతీ కమ్మగుట్టపల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో యువకులు పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి, గజమాలలతో నాయకులను సత్కరించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. సమన్వయకర్త మక్బూల్‌అహ్మద్ ప్రతి గడపను సందర్శించి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. టీడీపీ పాలనలో ప్రజలు జన్మభూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేసినా ఏ పథకం మంజూరు చేసిన పాపాన పోలేదని విమర్శించారు.

ఉత్సాహంగా యువకుల బైక్ ర్యాలీ:

ధనియానిచెరువుకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు బైక్‌ర్యాలీ చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు తాము సిద్ధం అంటూ నినాదాలు చేశారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, సర్పంచులు రామాంజులురెడ్డి, లక్ష్మీప్రసన్న, భారతమ్మ, ఎంపీటీసీలు ఆసం లక్ష్మీదేవి, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, కృష్ణారెడ్డి, ఉప సర్పంచులు హిదాయతుల్లా, భాస్కర్‌రెడ్డి, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు కె.వెంకటరెడ్డి, సామిరెడ్డి, డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, తిరుమలనాయుడు, సత్యనారాయణరాజు, ఆటోకిష్టా, హరిప్రసాద్‌రెడ్డి, అనిల్‌నాయుడు, రఘునాథ, లోకనాథరెడ్డి, వెంకటరామిడ్డి, గోపాల్, జిల్లా భాస్కర్‌రెడ్డి, మైనారిటీ నాయకులు షామీర్‌బాషా, అస్లం, సుహేల్‌ఖాన్, బావా, షరీఫ్, బుల్లెట్‌బాబా, అల్లాబక్షు, మౌలా, ఇమామ్‌సాబ్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

సీనియర్ నాయకులు వజ్రభాస్కర్‌రెడ్డి, సీఈసీ సభ్యులు పూలశ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో దిన్నమీదపల్లికి చెందిన బీజేపీ నాయకుడు కదిరిరెడ్డితో పాటు టీ.ఎస్.పల్లి హరిజనవాడకు చెందిన సుమారు 25 ఎస్సీ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సమన్వయకర్త మక్బూల్‌అహ్మద్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. మాజీ మండల కన్వీనర్ పాలగిరి బాబాఫకృద్దీన్, నాయకులు ఆంజన్‌రెడ్డి, సలీం, బావాజియాదవ్, పుల్లారెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'దళితులను మోసగిస్తున్నది పరిటాల కుటుంబమే'

రామగిరి: 25 ఏళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలోని బడుగు, బలహీన వర్గాలను తమ అవసరానికి వాడుకొని మోసగిస్తున్నది పరిటాల కుటుంబీకులేనని వైఎస్సార్‌సీపీ దళిత విభాగం నేతలు విమర్శించారు. మంగళవారం రామగిరిలో తిప్పన్న, గంగన్న, వెట్టి ముత్యాలు, శీన, బాబయ్య మాట్లాడారు. సోమవారం కొందరు టీడీపీ నాయకులు పుట్టపర్తిలో జరిగిన స్పందన కార్యక్రమంలో రామగిరిలో భూములను ఆక్రమించుకుంటున్నారంటూ చేసిన ఫిర్యాదుపై వారు స్పందించారు. ఎన్నో ఏళ్లుగా పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యే పదవులను అనుభవిస్తూ 20 ఎకరాల నుంచి వందలాది ఎకరాలను దోచుకున్నారన్నారు. రామగిరి, కుంటిమద్ది, పోలేపల్లి పంచాయతీల్లో త్వరలో జరిగే భూ పంపిణీలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి 450 మంది నిరుపేదలకు ఒకటిన్నర ఎకరం చొప్పున భూ పంపిణీ చేయబోతున్నారని చెప్పారు. దాన్ని ఓర్వలేక స్పందన కార్యక్రమంలో తమ అనుచరులతో ఫిర్యాదు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో అధికారులను బెదిరించి దళితుల భూములను లాక్కొని, పరిటాల అనుచరుల పేరున చేసుకుంది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఆ భూములు సోలార్ ప్లాంట్‌లకు పోగా వాటిపై ప్రభుత్వం అందించిన సొమ్మును దిగమింగారని విమర్శించారు.

నవరత్నాలతో పేదలకు ఆర్థిక పరిపుష్టి



దొరిగిల్లులో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మ



దొరిగిల్లులో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తున్న దృశ్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ

ధర్మవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ పేర్కొన్నారు. మంగళవారం ముదిగుబ్బ మండలం దొరిగిల్లులో వారు ఇంటింటికీ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా లుగున్నరేళ్లలో సీఎం జగన్ సంక్షేమంతో పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. రైతులకు రైతు భరోసాతో ఏటా రూ.13,500 సాయం అందించారన్నారు. విత్తనాలు, ఎరువులు అందించేలా రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలను ఏర్పాటు చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యా, వసతి దీవెన పథకాల ద్వారా, నాడు-నేడు పథకాల ద్వారా విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని గుర్తు చేశారు.

రూ.3.39 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం

దొరిగిల్లు గ్రామంలో రూ.3.39 కోట్లతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కేతిరెడ్డి, బోయ శాంతమ్మ ప్రారంభించారు. గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లు, రూ.67.50 లక్షలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ, సీసీరోడ్లు, రూ.23.94 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రూ.20.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.82 లక్షలతో చేపట్టిన నాడు-నేడు పనులు, రూ.25 లక్షలతో పూర్తి చేసిన తాగునీటి పనులు, రూ.14.55 లక్షలతో నూతనంగా నిర్మించిన తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి పంచాయితీలోనూ మౌలిక వసతుల కల్పనకు రూ.కోట్లు ఖర్చు చేశామన్నారు. ఈనాలుగున్నరేళ్లలో నవరత్నాల పథకాల ద్వారా రూ.3,200 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రూ.5వేల కోట్ల దాకా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ముదిగుబ్బ మండల కన్వీనర్ సీపీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరు నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సేవేనాయక్, వైస్ ఎంపీపీ కృష్ణమ్మ, ఎంపీటీసీ వెంగళరెడ్డి ,సర్పంచ్ అంకే రాణి, వైస్ సర్పంచ్ అంజి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్ర, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ఆర్థికసాయం

కదిరి అర్బన్: గుత్తి సేవాలాల్ జయంత్యుత్సవాలకు వెళ్లేందుకు సున్నపుగుట్టతండా ప్రజలకు మంగళవారం కుమ్మరవాండ్లపల్లి సర్పంచ్ శాంతాబాయ్ రూ. 14 వేలు ఆర్థికసాయం చేశారు. మొత్తాన్ని సర్పంచ్ కుమారుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ నాయక్ చేతుల మీదుగా గ్రామస్తులకు అందజేశారు.